RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 263 | సెప్టెంబర్ 19, 2025 | వెల : రూ.3-00



చట్టాలపై అవగాహన సదస్సు

2లో..

# 6 నెలలుగా జీతాల్లేవ్..?

- కేఎంసీ ఉద్యోగులకు..!
- ఉద్యోగుల అవస్థలు వర్ణనాతీతం
- చెల్లింపుల్లో జాప్యం ఎక్కడ జరుగుతుందో?
- తమకు జీతాలు ఇప్పించాలని ఉద్యోగుల విజ్ఞప్తి







**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

సాధారణంగా ఎవరైనా ఉద్యోగి పని చేసేదే వేతనం కోసమే కదా.. నెలంతా పని చేస్తే తమ కుటుంబం నిత్యావసరాలతో పాటు కనీస అవసరాలు తీరుతాయని భావిస్తారు. అయితే, ఒకవేళ నెల జీతం రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఈఎంఐలు, పాలు, పెరుగు, ఉప్పు, పప్పు బియ్యం వంటి నిత్యావసరాలకు డబ్బులు ఎలా చెల్లించాలని దిగులు పడాల్సిందే. జీతం రాని పక్షంలో ఎక్కడో చోట అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అది తిరిగి చెల్లించాలంటే మళ్లీ శాలరీ కోసం ఎదురుచూపులు చూడాల్సిందే. కాగా, తమకు సుమారు 6 నెలలుగా జీతాలు రావడం లేదని వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కాంట్రాక్ట్ ఉద్యోగులు చెబుతున్నారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రిక్రూట్ అయిన కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సుమారు 344 మంది జీతాల్లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**– జీతాలివ్వకుంటే ఇల్లు గడిచేదేలా?**

జీతాల్లేక సుమారు 6 నెలలు దాటుతున్నదని, తాము ఇంటి పోషణకు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఉద్యోగులు వాపోతున్నారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌గా తమను రిక్రూట్ చేసుకున్నారని స్టాఫ్ నర్సులు, పారామెడికల్ స్టాఫ్, శానిటేషన్ స్టాఫ్ కొందరు చెబుతున్నారు. వీరికి శాలరీస్ చెల్లించడానికి ఏజెన్సీ తరఫున కేఎంసీ కాలేజీ నుంచి బిల్లులు పంపించాల్సి ఉందని తెలుస్తోంది. అయితే, ప్రిన్సిపాల్ సెలవులో ఉండగా, ఇన్‌చార్జిగా ఉన్న అడిషనల్ డైరెక్టర్ బిల్లులు పంపించారని పేర్కొన్నారని కొందరు ఎంప్లాయీస్ వెల్లడిస్తున్నారు. అయితే, ఇంతకు మునుపు పంపిన బిల్లులలో తప్పుల వల్లే తమకు జీతాల చెల్లింపులో ఆలస్యం జరిగిందని మరికొందరు ఆరోపిస్తున్నారు.

**– ఇప్పటికైనా శాలరీలు చెల్లించాలని విజ్ఞప్తి**

గతంలో మాదిరిగా తప్పులకు తావు లేకుండా కేఎంసీ అధికారులు తమకు జీతాలు వెంటనే ఇప్పించాల్సిందిగా ఉద్యోగులు వేడుకుంటున్నారు. తమ తరఫున చెల్లించాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కోసం రూ.2,300 జీతం నుంచి కట్ అవుతున్నదని కానీ, అది ఆన్‌లైన్‌లో చూపించడం లేదని, ఈ విషయమై కూడా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక ఆస్పత్రిలో కేఎంసీ పేషెంట్స్‌కు సేవలందించే క్రమంలో ఏసీలు పని చేయక నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని, అది కూడా రిపేర్ చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి



**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను వరంగల్ కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తహసిల్, ఎంపిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్ దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాల న్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడగొండ సబ్ సెంటర్ ను సందర్శించిన ఆరోగ్య అధికారి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ సబ్ సెంటర్ ను రాష్ట్ర ఆరోగ్య అధికారి సత్యేంద్రనాథ్, గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఐదు రకాల వ్యాధులు బిపి, షుగర్, క్యాన్సర్, గొంతు క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, వ్యాధులపై రికార్డ్స్ చూశారు. ఎన్సిడి అధికారి వినోద్, సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం వసంత, తదితరులు ఉన్నారు.

## నియామక పత్రాలు వెంటనే జారీ చేయాలి

**వేద న్యూస్, చొప్పదండి:**




చొప్పదండి నియోజకవర్గం లోని పలు మండలంలో నుండి నిరుద్యోగ యువతీ, యువకులు వందలాది మంది ప్రభుత్వం జారీ చేసిన రేషన్ డీలర్ కోసం అర్జి పెట్టుకొని తేదీ 24-4-2025 రోజున రాత పరీక్షలను ఆర్డీవో, ప్రభుత్వం నిర్వహించగా, 4,5 నెలలు గడుస్తున్న ఇంతవరకు దాని ఊసు కానీ పిలుపు లేదు. నిరుద్యోగ యువతీ, యువకులు కళ్ళు కాయలు కాసేలాగా ఎదురుచూస్తున్నారు.

చొప్పదండి నియోజకవర్గం నుండి ఆయ మండలలో యువతి, యువకులు పలుమార్లు ఎమ్మార్వో ఆఫీసులలో అడిగిన గాని సరైన సమాధానం ఇవ్వలేక అధికారులు మాట దాటేస్తున్నరు. కొత్తగా రేషన్ డీలర్లకు అర్జీ పెట్టుకున్న వారిని ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఆర్డిఓ, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి నిరుద్యోగులైన యువతి, యువకులు వారిపై ప్రత్యేక చొరవ తీసుకొని అర్హత కలిగిన వారికి వెంటనే వారికి రేషన్ డీలర్ షాపులకు నియామక పత్రాలు మీ చేతుల మీదుగా అందజేయాల్సిందిగా స్థానిక యువతి, యువకులు కోరుతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ, యువకులు వందలాది మంది ఎగ్జామ్ రాసిన ఫలితాలు రాకపోయేసరికి ఏం చేయాలో తెలియక రోడ్ల పైన మరికొందరు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కావున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇట్టి విషయంపై ప్రత్యేక చొరవ తీసుకొని చొప్పదండి నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకుల కు రేషన్ డీలర్ నియామక పత్రాలను అందించవలసిందిగా ఎగ్జామ్ రాసిన యువతి యువకులు వేడుకుంటున్నారు.

## అసలు ఏం జరుగుతోంది..?

**- మోడల్ స్కూల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ - మీడియాను లోపలికి అనుమతించకపోవడంపై పలు అనుమానాలు**

**వేద న్యూస్, కమలాపూర్ :**




హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ప్రతి తరగతి కలియ తిరుగుతూ ప్రతి తరగతిలో 20 నిమిషాలకు పైగా సమయాన్ని వెచ్చించి వారికి బేస్ లైన్ టెస్ట్ నిర్వహించినట్టు సమాచారం. అయితే బేస్ లైన్ టెస్ట్ లో విద్యార్థులు సరైన విధంగా సమాధానాలు చెప్పకపోవడంతో అధ్యాపక సిబ్బంది పై అసంతృప్తి వ్యక్తం చేసినట్టుగా తెలుస్తుంది. అలాగే విద్యార్థులు ఎవరైనా పాఠశాలకి మొబైల్స్ తీసుకొస్తున్నారా తరగతి గదిలోనే మొబైల్ ఫోన్ వాడడం లాంటివి చేస్తున్నారా అనే ప్రశ్నలు వేసినట్టు, డ్రగ్స్ కు సంబంధించి ఎవరైనా అడిక్ట్ అయ్యారా అని ప్రశ్నించినట్టు, మొబైల్ ఫోన్ ని ఎట్టి పరిస్థితిలో కూడా పాఠశాలకి అనుమతించవద్దని ఎప్పటికప్పుడు విద్యార్థులను నిశితంగా గమనిస్తూ ఉండాలని, విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాల వైపు మొగ్గు చూపినట్లు కొంచెం అనుమానంగా కనిపించిన వెంటనే వారిని కౌన్సిలింగ్ చేయాలని డ్రగ్స్ అనే మాటే వినపడకూడదని కలెక్టర్ సూచించినట్టు తెలుస్తుంది.

ఏది ఏమైనా కమలాపూర్‌లో చాలా పాఠశాలలున్నప్పటికీ ఒక మోడల్ స్కూల్ ఒకటే విద్యార్థుల విషయంలో ఎప్పటికీ వార్తల్లో నిలుస్తుంది. పాఠశాలకు బైకులపై ట్రిపుల్ రైడింగ్ చేస్తూ రయ్ రయ్ మంటూ ఎక్స్ లేటర్ సౌండ్ చేస్తూ అధిక వేగంతో దూసుకెళ్లడం లాంటివి చేస్తున్నట్లు, పాఠశాలకు మొబైల్ ఫోన్ తీసుకుపోతున్నట్లు, తరగతి గదిలో మొబైల్ ఫోన్ వాడుతున్నట్టు గతంలో ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలు అధికంగా అవడంతోనే ఆ కారణంగానే జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల క్రమ శిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ప్రతినెలా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి అధిక సంఖ్యలో పేరెంట్స్ హాజరయ్యేలా చొరవ తీసుకొని విద్యార్థుల నడవడిక, వారు విద్యను అభ్యసిస్తున్న తీరు తదితర విషయాలపై సుదీర్ఘంగా పేరెంట్స్ తో చర్చించాలని, అప్పుడప్పుడు మోటివేషనల్ స్పీకర్స్ ని పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థుల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చేలా చదువుపై మమకారం, ఆసక్తి పెంచుకునేలా మోటివేషన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేసి విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు చేపట్టవలసిన అన్ని కార్యక్రమాలు పాఠశాల యాజమాన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పనిమంతుడు సంతాజీ

- జనరంజకనేతగా ప్రజల్లో గుర్తింపు
- స్వయం కృషితో రాజకీయాల్లో రాణింపు
- చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన నేత
- అజాతశత్రువుగా అందరి ఆదరణ
- ఎల్కతుర్తి రాజకీయాల్లో తనదైన మార్క్
- ఏఎంసీ తొలి చైర్మన్‌గిరి దక్కించుకున్న లీడర్



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

"మనం చేసే పనిలో మంచి కనపడాలి కానీ, మనిషి కనపడనక్కర్లేదు" అని ఓ చిత్రంలో కథానాయకుడు చెప్పిన మాటలు ఈ నేతకు అక్షరాలా సరిపోతాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హంగు, ఆర్భాటాలకు అంతగా ప్రాధాన్యతను ఇవ్వకుండా పనిని సమర్ధవంతంగా పూర్తి చేయడానికి ఆయన ఇష్టపడతారు. అందుకే అజాతశత్రువుగా అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొంది.. పనిమంతుడిగానూ పేరు సంపాదించుకున్నారు. జనమే బలంగా ముందుకు సాగే ఈ నాయకుడికి జనరంజక నేతగా ప్రజల్లో గుర్తింపు ఉండటం విశేషం. పార్టీ సిద్ధాంతాలనే నమ్ముకుని కష్టకాలంలోనూ ఎత్తిన జెండా దించకుండా.. క్షేత్రస్థాయిలో మూడు రంగుల జెండా పార్టీ బలోపేతానికి తన వంతుగా విశేషంగా కృషి చేసిన నాయకుడు. ఆయన ఇంకెవరో కాదండోయ్.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎల్కతుర్తి ఏఎంసీ(అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ) తొలి చైర్మన్ సుకినె సంతాజీ.

**- స్వయం కృషితో రాజకీయాల్లో గుర్తింపు**

ఎల్కతుర్తి మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సుకినె సంతాజీ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. అలాంటి సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన సంతాజీ తన స్వయం కృషితో రాజకీయాల్లో మనగలుగుతుండటం చూస్తే ఆయన పార్టీలో, రాజకీయంగా చేపట్టిన పదవులకు వన్నె తెచ్చే విధంగా ఆయన పనితనం, నిబద్ధత ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాటల కంటే కూడా చేతలకే ప్రాధాన్యతను ఇచ్చేందుకు ఆయన మొగ్గు చూపుతుంటారని చెప్పొచ్చు. రాజకీయంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నా అభివృద్ధి పరంగా అన్ని పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండటం సుకినె సంతాజీ వ్యక్తిత్వం, ప్రత్యేకతను విశదీకరిస్తుంది. సుకినె సంతాజీ.. పొన్నం ప్రభాకర్ ప్రధాన అనుచరుడిగా మాత్రమే కాదని, మంత్రికి నమ్మిన బంటు అనేది కాంగ్రెస్ పార్టీ వర్గాల మాట. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ సంతాజీ కాంగ్రెస్ పార్టీ తరపున మండలంలో కీలకంగా పని చేశారు. ఆ'నాడు' ఎంపీగా పొన్నం ప్రభాకర్ లోకసభలో బిల్లు పాస్ అయిన సమయంలో పెప్పర్ స్ప్రే దాడికి గురి కాగా, కాంగ్రెస్ తరపున క్షేత్రస్థాయిలో ప్రజలకు రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల పాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సైతం కాంగ్రెస్ జెండాను వీడకుండా అంటిపెట్టుకుని ముందుకు సాగారు.

**- ప్రజలతో విస్తృత సత్సంబంధాలు**

నాయకుడు ప్రజలతో విస్తృతంగా సత్సంబంధాలు కలిగి ఉండటం అత్యంత కీలకం. ఆ మేరకు సుకినె




సంతాజీ హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగానే కాక ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లా వ్యాప్తంగానూ కాంగ్రెస్ లీడర్లు, ప్రజలతో చక్కటి సంబంధాలు కలిగి ఉన్నారు. క్షేత్రస్థాయిలో పలు పదవులు సైతం సుకినె సంతాజీ నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పార్టీ అధికారంలో లేని సమయంలో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రజాప్రతినిధిగా సుకినె సంతాజీ సతీమణి హేమ ఎంపీటీసీగా, ఎల్కతుర్తి వైస్ ఎంపీపీగా సేవలందించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితోనూ సంతాజీ చక్కటి సంబంధాలు కలిగి ఉన్నారు. తాజాగా సంతాజీ ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన చైర్మన్‌గిరిలో రైతులకు న్యాయం జరుగుతుందని, రైతుల సం'క్షేమం' కోసం కర్తవ్యదీక్షతో ఆయన ముందుకెళ్తారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్లడిస్తున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు, సహాయ సహకారాలతో, మార్కెట్ కమిటీ సభ్యుల సహకారం, రైతుల భాగస్వామ్యంతో ఎల్కతుర్తి ఏఎంసీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సుకినె సంతాజీ తెలిపారు. రైతులకు 24/7 అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. అరె సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగానూ సంతాజీ చక్కటి సేవలు అందిస్తున్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని సంతాజీ వెల్లడించారు.





# చట్టాలపై అవగాహన సదస్సు

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఎడపెల్లి అపర్ణ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ విద్యార్థులకు చట్టాలు, పిల్లల హక్కులు, బాలల పర్యవేక్షణ, బాల్య వివాహాల నివారణ, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన హక్కులు, కర్తవ్యాలు తెలుసుకొని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే నైతిక సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.తరువాత విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, డిప్యూటీ ఎల్ ఏడిసిఎస్ మల్లేష్ యాదవ్, ఎడపెల్లి అపర్ణ ఫౌండేషన్ ఆర్గనైజర్ ఎడపెల్లి హరీష్, పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సదస్సుతో విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

# సైబర్ వారియర్లకు ప్రశంస పత్రాలు అందజేత

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**




జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్‌లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో కృషి చేసినసైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, శ్రీకాంత్ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్,రాజశేఖర్ వేములవాడ రూరల్, వెంకటరమణ సిరిసిల్ల టౌన్ , లకు ప్రశంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందించిన జిల్లా ఎస్పీ.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ. మాట్లాడుతూ....సైబర్ క్రైమ్ దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమని,భవిష్యత్‌లో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్కరించేలా సైబర్ వారియర్లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు,ఎన్ సి ఆర్ పి పోర్టల్ గాని,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.ఎస్పీ. వెంట సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్ సిబ్బంది ఉన్నారు.

# టీబీ ఛాంపియన్ శిక్షణ కార్యక్రమం



**వేద న్యూస్,మెట్ పల్లి :**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో టీబీ చాంపియన్ శిక్షణ కార్యక్రమము గురువారం రోజున మునిసిపల్ ఆఫీస్ మెట్ పల్లి నందు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంజిత్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణను అన్ని గ్రామాలలో టిబి తో బాధపడుతున్నటువంటి వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు,టీబీ వ్యాధి యొక్క లక్షణాలు వాటికి తీసుకోవలసిన పౌష్టిక ఆహారం గురించి తెలిపారు.టీబీ నిర్ధారణ కోసం చేసుకోవాల్సిన టెస్టులు, వాడవలసిన మందుల గురించి వివరించారు. టీబీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి లీడ్ రవి, టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆంజనేయులు,సి హెచ్ ఓ సుల్తానా ఇబ్రహీంపట్నం,సూపర్వైజర్ అచ్యుత్ రావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బాక్సింగ్ అండర్-19 పోటీలు

**వేద న్యూస్, చొప్పదండి:**



జగిత్యాల జిల్లా కేంద్రం లో గల పొన్నం గార్డెన్స్ లో గురువారం రోజు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి బాక్సింగ్ అండర్-19 పోటీలు నిర్వహించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ కు చెందిన మాస్టర్ విజయకుమార్, నరేశ్, సంజీవ్ మరియు సౌరూప్ 12 వ గ్రేడ్ కాడేట్స్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకాలు గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయారు. కేడేట్స్ ను, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ ను, సుమన్ పిఈటి, ఆర్మీ సిబ్బందిని, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, వైస్ ప్రిన్సిపాల్స్, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

# ఎమ్మెల్యే చిత్ర పటానికి క్షీరాభిషేకం



**వేద న్యూస్, చొప్పదండి:**

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.50 కోట్లు నిధులను మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి అర్నకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గడమల్ల గంగారం ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న చొప్పదండి మండల ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రయాణభారం తగ్గుతుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ రమేష్, సోమిడి శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, ఇరుకుల్ల సంతోష్, పిట్ట కనుకయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, ఎల్లలా సంతోష్ రెడ్డి, చార్ల లక్ష్మారెడ్డి, కాటం రాములు, తమ్మడి శ్రీనివాస్, తమ్మడి మహేష్, తమ్మడి లచ్చయ్య, మొగిలి రమేష్, జక్కుల కొమురయ్య, బూస అజయ్ కుమార్, దామెర నాగరాజు బొమ్మిడి శ్రీనివాస్, లంక గగన్, రాపల్లి హరీష్, కడారి అశోక్, దొంత శ్రీధర్, దూస చంద్రమౌళి, చీకట్ల లింగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనులు సకాలంలో పూర్తిచేయాలి

**వేద న్యూస్,ఇబ్రహీంపట్నం:**



ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే భరించాలని తెలిపారు.
అలాగే,గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని వంటగదిని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలపై నాణ్యత పై అరాతీశారు.అంగన్వాడి కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కోడిగుడ్లను సమూలంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సదుపాయాలను తెలుసుకున్నారు.

అంగన్వానికి కేంద్రాల్లోని చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 16 వరకు పోషణ మాంసం కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు.ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా పోషణ మాంసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.పోషణ మాంసంలో గర్భిణీలు, బాలింతలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోగ్యాకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి,పౌష్టికాహారం పై అవగాహనా కల్పించాలని తెలియజేశారు.

ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులు పరిశీలన గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణపనులను పరిశీలించారు. నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తాండలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. గుత్తేదారునితో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఈ పి ఆర్ ఓ లక్ష్మణ్ రావు, ఎంఆర్వో వర ప్రసాద్, ఎంపీడీవో సలీం మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డీజీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు




**వేద న్యూస్, కరీంనగర్:**

స్థానిక అశోక నగర్ ఎస్ ఆర్ డీజీ స్కూల్లో గురువారం రోజు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమములో ఎస్ ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్చార్జ్ శశిధర్ మాట్లాడుతూ తెలంగాణా విశిష్టతను తెలిపే ఈ పండుగ మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, భావితరాలకు పండుగగా విశిష్టతను తెలుపడానికి పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైనదీ బతుకమ్మ పండుగ అని ఈ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలుపడానికే "ఈ పండుగ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సంబరాలలో పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటం పెట్టాలి

**వేద న్యూస్, మెట్ పల్లి :**



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ తరపున కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం మున్సిపల్ కమిషనర్ చాంబర్లో పెట్టాలని వినతి పత్రం అందజేశారు. అలాగే పట్టణంలోని మద్దుల చెరువు లోని గుర్రపు డెక్క తొలగించి రాబోయే బతుకమ్మ పండుగ వరకు మినీ ట్యాంక్ బాండ్ ని పిచ్చి మొక్కలు తొలగించి ఆడపడుచులకు బతుకమ్మ పండుగ జరుపుకునేలా చెరు ప్రాంతాన్ని శుభ్రపరచాలని, మరియు మినీ ట్యాంకు పైన భారీ జాతీయ పతాకం ఏర్పాటు చేయాలని అలాగే పట్టణంలో శివాజీ విగ్రహం ఏర్పాటు గురించి కమిషనర్ ని కోరారు.

ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ సీనియర్ నాయకులు ఇందూరు సత్యం,సేవా పక్వాడ్ కోరుట్ల కన్వీనర్ సుదవేని మహేష్,ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఎర్ర రాజేందర్ ఇట్యాల నవీన్, మాజీ కౌన్సిలర్ మాడవేనీ నరేష్ ఉపాధ్యక్షులు ఉరుమళ్ళ బ్రహ్మం ఉప్పులుటి రాఘవులు మైదం సత్యనారాయణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, చెట్టిపెల్లి ఓం ప్రకాష్,రాదారపు సత్యనారాయణ కిసాన్ మోర్చా బీజేవైఎం ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్, గోనె రాజారాం, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవతావాది గంట రవికుమార్



**వేద న్యూస్, వరంగల్:**

స్వయం శక్తితో ఎదిగి.. తను ఎదగటమే కాదు సామాజిక బాధ్యతగా సమాజం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న మానవతావాది, స్ఫూర్తి ప్రదాత వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ కి రాజ్ న్యూస్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. వరంగల్ కు చెందిన గంట రవికుమార్ స్వయం శక్తితో, కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఎందరో యువతకి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించి వారికి స్వయం ఉపాధి పొందే లాగా ఉద్యోగాలు పొందే లాగా వారిని ప్రయోజకులగా తీర్చిదిద్దారు. మెరుగైన నాణ్యమైన విద్య అందించాలని గోల్డెన్ ఓక్ పాఠశాలలను స్థాపించి ఎందరో విద్యార్థులను మేటి బావి భారత పౌరులుగా ఉన్నత విలువలతో తీర్చిదిద్దుతున్నారు. నిర్మాణరంగంలో కూడా విలువలు విశ్వసనీయతకు కట్టుబడి తనకంటూ ఒక మంచి గుర్తింపు పొందారు. సొంతింటి కల చల్లగా కాకుండా నాణ్యత, నమ్మకం కు బ్రాండ్ ఆయన నిర్మిస్తున్న నిర్మాణాలు. తను ఎదగటమే కాదు తనతో పాటు తన చుట్టూ ఉన్న సమాజం కోసం నిత్యం తపించే ఒక గొప్ప మనసున్న వ్యక్తి గంట రవి. పలు రంగాలలో సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొంది ..ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన గంట రవికుమార్ సేవలకు గాను రాజ్ న్యూస్ తెలుగు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో ఘనంగా సత్కరించింది.

# తెలంగాణ అస్తిత్వమే బతుకమ్మ


**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**



తెలంగాణా రాష్ట్ర ప్రజల గుర్తింపు బతుకమ్మ అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయంలో పలు విభాగాలలో బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ బోధన, బోధనేతర ఉద్యోగులను, విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను ఆరాధించే పండుగ, ప్రకృతిని ఆరాధించే పండుగకు తెలంగాణ నెలవని రాష్ట్ర ప్రజలందరూ చేసుకునే పండుగ అని, మన సంస్కృతికి అద్దం పట్టే పండుగ, చోళుల కాలం నుండి ఈఅలవాటు ఉనట్టుగా అబివర్నించారు. ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా పాల్గొనే పండుగని, ఒక్కొక్క పువ్వుని విశిష్టించారు. కంప్యూటర్ సైన్సు విభాగంలో డాక్టర్ రమ, ఇంగ్లీష్ విభాగంలో డాక్టర్ ఆర్.మేఘనా రావు, స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టర్ జే. శ్రీనివాస్, కామర్స్ కళాశాల లో ఆచార్య పి. అమరావేణి ఆద్వర్యంలో బతుకమ్మ పండుగ ఎంతో ఉత్సహంగా, పాటలతో, లయబద్ధమైన నృత్యాలతో క్యాంపస్ లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆచార్య వరలక్ష్మి, ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య ఎన్. సవితా జ్యోత్స్న, డాక్టర్ మమత, డాక్టర్ బి.దీపా జ్యోతి, డాక్టర్ సౌజన్య, ఆచార్య కట్ల రాజేందర్, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ రమేష్, డాక్టర్ ఫణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ నీలిమా, డాక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు, రంగోలిముగ్గులేసి మంచి అలంకరణ చేసిన బతుకమ్మ లకు బహుమతులు ప్రకటించారు.

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు సీజ్

**వేద న్యూస్, కమలాపూర్ :**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండి యాకూబ్ పాషా, దూలం వేణు, జిల ఐలకొమురు, నల్లవెల్లి శ్రీకాంత్ లు ఎలాంటి అనుమతి లేకుండా హనుమకొండకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కమలాపూర్ మండలం అంబాల శివారులో కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ పట్టుకొని ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపిన కూడా అక్రమార్కులు ఏదో ఒక రీతిన ఇసుకను రవాణా చేస్తూనే ఉన్నారు. పోలీసుల కళ్ళుగప్పి రాత్రి సమయాల్లో ఉదయం తెల్లవారుజామున కొందరు అక్రమార్కులు ఇసుక రవాణా చేస్తూనే ఉన్నారు. అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలనే ఉద్దేశంతో కమలాపూర్ ఇన్స్పెక్టర్ కొన్ని ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు.

# స్వచ్ఛతే సేవా

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా 35వ డివిజన్ పరిధిలో శివనగర్ మండల ప్రధాన కార్యదర్శి వైట్ల గణేష్ ఆధ్వర్యంలో పుప్పాలగుట్ట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ' గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారన్నారు. మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ గారి ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతున్నామని అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సేవా పక్షం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సేవా పక్షం మండల కన్వీనర్ సాగరిక, బండి సుజాత, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు సుర శ్రీనివాస్, పిట్టల వెంకన్న, నవీన్, కోమాకుల నాగరాజు, రాజు, కోట సతీష్, చందా రాజు, సురేష్, శ్రీకాంత్, మధు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసురక్ష, ఆర్థిక అక్షరాస్యత జాగురత వారోత్సవాలు

### - యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో..

**వేద న్యూస్,బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్థాయి జనసురక్ష, ఆర్థిక అక్షరాస్యత జాగురత వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్ కుమార్ , కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి , డిప్యూటీ రీజినల్ హెడ్ సురేష్ , ఎంపీడీవో బీమా జయశీల , ఏపిఎం జయసుధ పాల్గొన్నారు. యుబిఐ బోయినిపల్లి శాఖ మేనేజర్ జీడిపల్లి మహేందర్, వీరిని సాదరంగా ఆహ్వానించారు. డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్ కుమార్, జన సురక్ష స్కీములు అయినటువంటి ప్రధానమంత్రి, సురక్ష బీమా యోజన , జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన,జనదన్ ఖాతాల గురించి వివరించడం జరిగింది. యూబిఐ కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి,మాట్లాడుతూ ఈ స్కీములను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. డిప్యూటీ రీజినల్ హెడ్ సురేష్,ఆర్థిక నేరాల గురించి వివరించడం జరిగింది. ఎంపీడీవో భీమా జయశీల,ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక క్రమశిక్షణ గురించి వివరించారు దీనిని ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా పాటించాలని సూచించారు. డి ఆర్ డి ఓ ఏపీఎం జయసుధ, మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యురాలు తప్పకుండా నమోదు చేయించుకోవాలని ఆర్థిక కంగా అభివృద్ధి చెందాలని సూచించడం జరిగింది. ఈ స్కీములో లబ్ధి పొందినటువంటి ఉయ్యాల తేజస్వి,తడగొండ 2 లక్షలు,కట్ట వీరమ్మ, తడగొండ 2 లక్షలు, కందుల విజయ, దుంద్రపల్లి 32 లక్షల ఇన్సూరెన్స్ చెల్లింపు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూబిఐ మేనేజర్ మహేందర్, సిబ్బంది అశోక్, శశి, సిద్ధూ, శ్రీధర్, బిజినెస్ కరస్పాండెంట్లలు రవి,రాము, మహేందర్, రాజు, పృథ్వీరాజు, సీసీలు శ్రీనివాస్, వనజ, వివో ఏలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి

**వేద న్యూస్ డెస్క్:**



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఏదులాపురం మున్సిపాల్టీలోని వరంగల్ క్రాస్ రోడ్డులో వివిధ పార్టీలకు చెందిన 80 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాము. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల నా మీద కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. నేను ఈసారి ఎలా గెలుస్తానో చూస్తానన్నారు. ఆ ట్విట్టర్ టిల్లుకి నేను ఒకటే చెబుతున్నా.. పాలేరులో నా గెలుపును ఆపడానికి మీ నాయన మూడు సార్లు ముక్కు నేలకు రాసినా.. ఆయన వల్లే కాలేదు.. నీ వల్ల అవుద్దా.. బచ్చాగాడివి.! ముందు నీ ఇంటిని..పార్టీని చక్కబెట్టుకో.! తర్వాత నా గురించి మాట్లాడు. మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల నాటికి అసలు నువ్వు ఇండియాలో ఉంటావా.. సంచి సర్దుకుని అమెరికాకు చెక్కుతవా.. అన్నది తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిర్ణయించడానికి సిద్ధంగా ఉన్నారు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అనారు. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసింది. వారి హయంలో ప్రతి సంవత్సరం ఒక లక్ష ఇండ్లు కట్టినా పది లక్షల పేద కుటుంబాలకు ఇండ్లు ఉండేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కోరల్లో విషం ఉంటే..వాళ్లు వొంటి నిండా విషం నింపుకుని తిరుగుతున్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకనే జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి గారు, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్ గారు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు గారు, కళ్ళెం వెంకట్ రెడ్డి గారు, మద్ది మల్లారెడ్డి గారు, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి , భాస్కర్ నాయక్ , ప్రద్యుమ్న చారి, సంగయ్య , వెంకటనారాయణ, తోట వీరభద్రం , కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహమ్మద్ సలీం మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, స్వచ్ఛత హి సేవ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి ప్రణాళికలపైన సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారులు రామకృష్ణ, రాజు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం




**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యం లో మండల కేంద్రం లో ప్రపంచ వెదురు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగముగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మండల తహసీల్దార్, ఎంపీడీఓ, లకు మేదరుల అభివృధి కోసం వెదురు వస్తువుల వాడకాన్ని పెంచాలి, వెదురు మొక్కల పెప్పకం కోసం మండలంలో 5ఎకరాల స్థలం కేటాయింపు అలాగే కుల దైవం కేతేశ్వర్ కక్కాలమ్మ,గుడి కోసం 5 గుంటల స్థలం మండల కేంద్రంలో కేటాయించాలి అని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గుల్ల రాజయ్య, అధ్యక్షులు గుల్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గుల్ల శ్రీనివాస్, కోశాధికారి వేముల నరేష్, ప్రచార కార్యదర్శి గుల్ల కనుకయ్య, సభ్యులు వేముల దేవయ్య,పోతు రాజేశం,గుల్ల మల్లయ్య, రేశం నర్సయ్య, లు పాల్గొన్నారు.

## కేవైసి పేరుతో ఇబ్బందులు

**వేద న్యూస్, చొప్పదండి :**



రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారి చేసిన కొత్త రేషన్ కార్డులకు, రేషన్ కార్డులు కొత్తగా పేర్లు నమోదు అయిన వారికి కేవైసీ చేయించడానికి కోసం ఆన్లైన్ సెంటర్లు గంటల తరబడి లైన్లో ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారు అని కొలిమికుంట బీ ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమర్ గాని రాజ్ కుమార్ ఆరోపించారు. ఇట్టి విషయం పై సంబంధించిన అధికారులు స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కొత్తగా రేషన్ కార్డు నూతనంగా పేరు నమోదు అయిన వారు కోసం ఆయా సెంటర్ లో రేషన్ డీలర్ దారులు స్పెషల్ డ్రైవ్ పై 10 నుండి 15 రోజుల వరకు ప్రతి ఒక్కరూ కేవైసి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జారి చేయాలని కోరారు. ఆన్లైన్ సెంటర్ యజమానులు కేవైసి పేరుతో ప్రజల దగ్గర దండిగా కాసులు వసూలుకు పాలు పడుతున్నారని ఇలాంటి దోపిడీని త్వరగా అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పార్కులను కాపాడిన హైడ్రా

**వేద న్యూస్ డెస్క్:**

పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను హైడ్రా బుధవారం కాపాడింది. దాదాపు 1600 గజాల వరకూ ఉన్న ఈ భూమి విలువ రూ. 16 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం, మూసాపేట సర్కిల్ పరిధిలోని సనత్‌నగర్ కోపరేటివ్ సొసైటీకి చెందిన లే ఔట్లో వెయ్యి గజాల పార్కు స్థలాన్ని కాపాడింది. 1967లో 172 ప్లాట్లతో ఈ లే ఔట్‌ను వేశారు. ఇందులో 1200 గజాల స్థలాన్ని పార్కులకోసం కేటాయించారు. ఈ పార్కు ఆక్రమణలకు గురౌతున్నట్టు మోతినగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాళ్లు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు జీహెచ్ ఎంసీ, డీటీసీపీ, రెవెన్యూ అదికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా.. పార్కు స్థలంగా గుర్తించి వెంటనే ఆక్రమణలను తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని మదీనగూడ విలేజ్‌లో పార్కుతో పాటు ప్రజావసరాలకు ఉద్దుశించిన 600ల గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. శ్రీ అభయాంజనేయ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. పార్కుతో పాటు ప్రజావసరాలకు దాదాపు 600ల గజాల స్థలాన్ని కేటాయించగా.. అందులో గోశాల పేరుతో కొంత భాగం, పిండి గిర్నీ కోసం మరి కాస్త కబ్జా చేశారు. గోశాలలో ఉన్న ఆవులను ఇస్కాన్ టెంపుల్ వారికి అప్పగించి అక్కడి ఆక్రమణలను హైడ్రా తొలగించింది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073